# కాయధాన్యాలపంటకూడా రైతులకు లాభదాయకమే!

గడచిన 20 సంవత్సరాల కాలంలో మనదేశములో కాయధాన్యముల ఉత్పత్తిలో పెరుగుదల లేకుండా నిలకడగానే వుందని చెప్పాలి. అయితే, ఇటీవల మధ్యప్రదేశ్‌వంటి రాష్ట్రములలో మాత్రము కాయధాన్యముల ఉత్పత్తిలో 35 శాతం వరకు పెరుగుదల కనిపించింది. దీనికి ముఖ్యకారణము ఫాస్ఫేటు ఎరువులను వాడుటయేనని చెప్పాలి.

సరియైన వాతావరణ పరిస్థితులననుసరించి ప్రతియేటా కాయధాన్యముల ఉత్పత్తిలో విపరీతమైనతేడా కనిపించుచున్నది. ఎక్కువపంటలిచ్చే తృణధాన్యపు పంటల తోను, ఆర్థికపరంగా లాభదాయకమైన చెరకువంటి పంటలతోను కాయధాన్యపు పంటలను పోల్చుటకు వీలులేకపోయినా ఇటీవల కాయధాన్యపు పంటల ఉత్పత్తిలో మధ్యప్రదేశ్‌లో సాధించిన విజయములను బట్టి కాయధాన్యముల ఉత్పత్తి విషయంలో కూడా తగిన శ్రద్ధ తీసుకొన్నట్లైతే రైతులకు లాభదాయకమైన ఆదాయము లభించగలదని తేలింది.

## సమన్వయీకృత పథకములు

కాయధాన్యముల ఉత్పత్తిని అధికము చేయుటకై చేపట్టిన అఖిలభారత సమన్వయీకృత పరిశోధనా పథకముల ద్వారా ఈ క్రింది చర్యలమూలంగా కాయధాన్యముల ఉత్పత్తిని పెంచవచ్చునని తేలింది.

సాధారణముగా మన రైతులు వాణిజ్యపు పంటల విషయములోనే ఎక్కువ శ్రద్ధ తీసుకొని, రసాయనిక ఎరువులను, క్రిమిసంహారక ఔషధములను ఎక్కువగా ఖర్చుచేయడం జరుగుతూంది. కాని, పరిమితముగా నీటి సరఫరా, కలుపు మొక్క

**రైతులోకం**

లను అరికట్టుట, ముఖ్యముగా భాస్వరపు ఎరువులను ఉపయోగించుట, సస్యసంరక్షణ చర్యలను తీసుకొనుటద్వారా కాయధాన్యపు పంటను ఎంతో లాభదాయకముగా పండించవచ్చును. కొన్నిచోట్ల 'రైజోబియమ్ కల్చర్'ను ఉపయోగించి ఎక్కువ పంటను పండించవచ్చునని నిరూపించబడింది.

కేప్టాన్ లేక థీరమ్‌వంటి మందులతో విత్తనములను శుద్ధిచేయుట, బూడిద తెగులును అరికట్టుటకు గంధకమును ఉపయోగించుట మొదలైన చర్యలద్వారా మంచి ఫలితములు లభించాయి.

సాంద్ర వ్యవసాయ పద్ధతులను అవలంబించుచున్న సారవంతమైన నేలలలో కాయధాన్యములను పండించుటవలన కాయధాన్యముల ఉత్పత్తి బాగా పెరిగేఅవకాశముంది. అంతేకాక, వేసవిపంటగా కాయధాన్యములను పండించవచ్చును. ఋతుపవన వర్షములు కురిసే కాలములో పండించే కాయధాన్యపు పంటలకు ఎక్కువగా తెగుళ్ళ ప్రమాదము వుంటుంది. కాని, వేసవిలో పండించే కాయధాన్యపు పంటలకు తెగుళ్ళ ప్రమాదము అంతగా వుండదు.

## చెరకు, ప్రత్తి వరుసలమధ్య పెసర :

మార్చినెల రెండవ పక్షములో కాని, ఏప్రిల్ నెలలోకాని పెసర పంటను వేరొక పంటతో కలపకుండా విడిగా పండించవచ్చును. వేసవిలో చెరకు లేక ప్రత్తి వరుసలమధ్య పెసర పంటను లాభదాయకముగా పండించవచ్చును. ఈవిధముగా పెసరపంటను వేయుటవలన అదనముగా నీటిసరఫరాకాని, ఎరువులు కాని అవసరములేకుండా చెరకు లేక ప్రత్తి పంటకు వేసిన ఎరువులు, నీరు పెసర పంటకూడా వినియోగిస్తాయి. దీని వలన

—తరువాయి 6 వ పేజీకొరకు




### యాభైయేళ్లనాటి వి. ఆర్. కాలేజి దుస్థితి

# లైబ్రరీ ఒక లంబర్ రూం!

“వెంకటగిరి సంస్థాన పాలన కళాశాల పాలన ఒక్కటే!” అనే శీర్షికతో ఆనాటి వి. ఆర్. కాలేజి దుస్థితిని తెలియజేస్తూ 17-9-1932 సంచికలో ఒక రిపోర్టు వచ్చింది. చదవండి–

“బ్రాంచి స్కూలు భవనము

ఐదారునెలలనుండిన బ్రాంచి స్కూలు భవనము 1931 సెప్టెంబరు మాసమున కూలిపోయినది. వారి గైరు మానములు కమిటీ సభ్యులు ఆ విషయమును వానకాలమంతయు గడపిరి. ఇంతలో వేసవికాలపు సెలవులు వచ్చినవి. సెలవులలో మరమ్మతు చేయవచ్చుననియు, కావలసినంత కాలమున్నదనియు యూహించి ఎల్లరు మిన్నకుండిరి. ఏ మరమ్మతు జరుగలేదు. మే జూన్ మాసములు కూడ గడచిపోయెను. జూలై 1 తేదీన భవనమేదియు లేకపోవుట సంభవించుటచే బ్రాంచి స్కూలు బాలురను గూడ ముత్తుకూరు రస్తానందు తమ స్వంత ప్రాతభవనములలో సమావేశపరచుటకు నిశ్చయించుకొనిరి. బ్రాంచి స్కూలు బాలురు 7 గంటలనుండి 10 గంటలవరకు భవనములో నుండునట్లు, కాలేజి హైస్కూలు బాలురు 10-30 గంటల నుండి 4-30 గంటలవరకు నుండునట్లును ఏర్పాటు కావించుకొనిరి. 1920 సంవత్సరమునకు మునుపు, అనగా కళాశాల సృష్టిలోనికి రానపుడు ఈ స్వంతభవనములో ఒక హైస్కూలు మాత్రము అనగా 4,5,6 ఫారములు మాత్రమే సమావేశమగుచుండినవి. ఇప్పుడు ఆ దేభవనములో హైస్కూలుగాక కాలేజిని బ్రాంచి స్కూలను గూడ జరిపించిరి.

ఇక బ్రాంచి స్కూలు విద్యార్థుల విద్యాభివృద్ధిని ఆలోచింతము. 6 గంటల చదువు మూడుగంటల వరకైనది. ఏలన పీరియడు ముప్పది నిమిషములే సుమీ. గంటకొట్టిన తర్వాత ఉపాధ్యాయుడు తరగతికి వచ్చుటలోను, అటెన్డెన్సు వేయుటలోను బాలుర తప్పులు సవరించుటలోను, పది నిమిషములు కనీసము పోవును. కాన పీరియడు 20 నిమిషములదిగా తేలుచున్నది. పాఠమునారంభించిన తర్వాత ప్రసంగ మధ్యమున దానిని ముగించకయే ఉపాధ్యాయుడు వెళ్ళిపోవుటకు ఉన్నది. దినమునకు 20 నిమిషములలో ప్రధానోపాధ్యాయుండు ప్రకటనలు ఒకప్పుడు వాగ్రూపముగను, లిఖితరూపముగను పలుమారు వచ్చుచు, బాలురకు ఆజ్ఞాపనమును జరింపజేయుచుండును. ఇదియిట్లుండ తర్వాత బాలురు మధ్యాహ్న సాయంత్రములు ఎండలోనేమి వానలోనేమి చెల్లాచెదరుగా తిరుగుటలో నిపుణులగుచున్నారు. బాలురు ఇట్లుండినచో కాని పాశ్చాత్యుల వలె ఉత్తర దక్షిణ ధ్రువములను కనిపెట్టుట, ప్రపంచమును చుట్టి ఆకాశ విమానయానము చేయుట మొదలగు అతి సాహస కృత్యములను కాము

> **‘జమీన్ రైతు’ తొలిసంపుటాలలో**

చేయుటకు ధైర్యస్థైర్యములు లేనివారగుదురయని భారతీయాభివృద్ధిని కోరువారు చెప్పవచ్చును. అట్టి ఇప్పటి బ్రాంచి స్కూలు బాలురలో ఎవరైనను వాక సాహసకార్యమును కావించి బహుకీర్తి యశస్సు సంపాదించినచో, మన కమిటీ వారి ప్రస్తుత ప్రవర్తన సార్థకమగును. అందులకు మనమెంతయు కృతజ్ఞులగుదుము. కమిటీ సభ్యులలో 10 గురు న్యాయవాదులు. తక్కిన ముగ్గురు తేమపిలో పై వారితో నెంతమాత్రము తీసిపోవువారు కారు. 13 గురిలో ధనాఢ్యులు కలరు. కమిటీలో సభ్యులుగా నుండుటకు కొందరేగాని, ఆ సభ్యత్వమును పొందిన తర్వాత బాలుర యొక్కయు, ఉపాధ్యాయుల యొక్కయు చిత్తవృత్తి నాలోచించక, వారియభివృద్ధిని మనస్సున నుంచక, తమ కార్యతంత్ర చాతుర్యముతో గ్రహించక కేవలము నిశ్చల బుద్ధితో ప్రవర్తించు మన కమిటీ గుణగణములను నేమని కొనియాడ వచ్చును. ఇప్పుడైనను నిద్ర మేల్కొంచి ఈ సమస్యను తీర్చుటకు పూనుకొందుమ

—తరువాయి 6 వ పేజీలో

## ఉత్తర క్రియలు

పూజనీయురాలైన మా తల్లి

**శ్రీమతి సామంతు శ్రీదేవమ్మ**

తే 13—8—1977 ది దివంగతురాలైనది.

ఆమె

**ఉత్తర క్రియలు**

26—8—77 తేది శుక్రవారం శిలాప్రతిష్ఠ

27—8—77 తేది శనివారం శిలోద్వాసన

పాటూరులోని మా స్వగృహంలో జరుగుతుంది.

బంధుమిత్రులు తెలియగోరుతాను.

పాటూరు —సామంతు గోపాలరెడ్డి.

